# LONDON MISSION CHURCH
## CHITTIVALASA

*Established on 27-01-1862*
By
**REV. PURUSHOTTAM CHOWDHURI**
Look Upto The Rock Whence Ye Are Hewn – Isaiah 51:1

---

## APPEAL

**REF**: *The History of London Mission Parsonage*

## ఏ బండ నుండి చెక్కబడతివో ... యేషయా 51:21

1800 సం. విశాఖపట్టమం జిల్లా, భీమునిపట్టమం తాలూకా, చిట్టివలస గ్రామములో గోస్తనీ నదీతీరమున మెస్సర్సు ఆర్బత్ నాట్ అండ్ కంపెనీ (MessrsArbuthnot and Company) వారు సుగర్ ఫ్యాక్టరీ ఒకటి స్థాపించిరి. దాని పైని సి.యస్.మించన్ (C.S. Minchin) దొరగారు మేనేజరుగా నుండిరి. చిట్టివలసలో పనిచేయు ఆంధ్రులకు సువార్త ప్రచారకుడు ఒకడు ఉండవలెనని ఆయన కోరి విశాఖపట్టమంలో రెవ. జె.డబ్లియు. గార్డన్ (Rev. J.W. Gordon) దొరగారు ద్వారా దైవజనుడైన రెవ. పురుషోత్తం చౌదరి గారిని చిట్టివలస గ్రామమునకు పంపిరి. ఆయన 1861 సం.న గ్రామమునకు వచ్చియుండిరి.

ఆయన గ్రామమునకు ప్రవేశించిన తరువాత ఆయన నివాసముండుటకై 3 ½ అడుగుల దలసరి మట్టిగోడలతో 2 గదుల పూరిల్లు తాటాకులతో నిర్మించడమైనది. అందులో దైవజనుడైన (Rev. పురుషోత్తం చౌదరిగారు - Holy Man of God) నివాసముంటూ అక్కడ ఉన్న దొరకు తెలుగు నేర్పించేవారు. మరియు అక్కడ ఉన్న క్రైస్తవులకు ప్రతి ఆదివారమున చిట్టివలస లండన్ మిషన్ దేవాలయములో ఆరాధన జరిపించేవారు.

పాష్టరు గారు నివాసముంటున్న ఆ గృహము 1946 వ సంవత్సరములో తుఫాను తాకిడికి గురై నేలమట్టమయినది. మరల అదే సంవత్సరములో పునఃనిర్మాణం చేయుటకు గాను L.M. Church సెక్రటరీ అయిన Late D. సైమన్ గారు (1st Indian Over-seer of the C.J. Mills) మరియు L.M. Church పాష్టరు Late K. డానియల్ గారు కలసి, వీరిరువురు కంపెనీ మేనేజరుగా ఉన్న I.S. కాంప్ బెల్ ఇంజనీరు గారిని మరియు ఏజెంటుగా ఉన్న Mr. విల్సన్ గారిని సహాయము కోరినపుడు వారు ఇటుక, సున్నము, సిమెంటు ఉచితముగా అందించిరి. వాటితో రెండు

Contd... 2

గదుల గోడలు పూర్తి చేసి, ఇంకా ఇతరుల సహాయముతో తాటాకులతో పూర్తి నిర్మాణం చేయడం జరిగినది. అప్పటి నుండి క్రైస్తవ సేవకులు నేటి వరకు ఆ ఇంటిలో నివాసముంటున్నారు. ఆ ఇంటియొక్క:

1. Lesee No.: 680/of 1933/3. పన్ను ప్రతి సంవత్సరము Jute Mills Company కు కట్టడం జరుగుతుంది.
2. Electrical Bill, L.M. Church పేరున కట్టడం జరుగుతుంది.
3. Municipal House Tax, L.M. Church పేరున కట్టడం జరుగుతుంది.

నేటివరకు ఇందు పొందుపరచిన విధముగా అన్నియు క్రమముగా అనగా పన్నులు, సేవ జరుగుచున్నవి. అయితే 2002 వ సంవత్సరము ఆగష్టు (August) 23 వ తేది ఉదయం సుమారు 7 గంటల సమయములో మేనేజుమెంటు వారు పునాదులతో సహా త్రవ్వి కూలగొట్టి నేలమట్టం చేసిరి.

1. Messrs Arbuthnot Company వారు క్రైస్తవ్యాన్ని అభివృద్ధి పరచిరి.
2. Mcloyed Company (C.J.M.) వారు అక్కడ ఉన్న క్రైస్తవులకు ఉద్యోగములను ఇస్తూ జీవనోపాధిని కల్పించిరి.
3. Bajoraya (Marvadi) Company pastor's Parsonage ను నేల మట్టం చేసిరి.

అయ్యా! పై విషయములను గ్రహించి 200 సం.ల చరిత్రగల దైవసేవకుల గృహమును తిరిగి యధాస్థితికి తీసుకురాగలరని మీ యందు విశ్వాసము కలిగి ఈ విషయమును మీ యొద్దకు తెచ్చియున్నాను.

I remain, honourable Sir,

Yours faithfully,

Station: Chittivalasa,

Date : 20-09-2002

Rev. K. Ramsay Bhaskara Rao

(Rev. K. RAMSAY BHASKARA RAO)
Senior most elder & Ex-Secretary
of the L.M. Church.

From

Rev. K. Ramsay Bhaskara Rao,
Bethania Prayer Home,
Kamala Nivas,
Chittivalasa,
VISAKHAPATNAM – 531 162,
Andhra Pradesh.

S. S. Roberts
9- Bank Colony
Bhimlipatnam
Visakha Dist